LMIPHL
Leo Meridian Infrastructure Projects & Hotels Limited

LEONIA®
Holistic Destination

# ఇంటిగ్రేటెడ్ మేనేజ్‌మెంట్ సిస్టం (ఐఎంఎస్) విధానం

'లియో మెరిడియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్స్ & హోటల్స్ లిమిటెడ్', హైదరాబాద్‌లో మేము, హోటల్ నిర్వహణ, సమ్మిళిత వైద్యసేవలతో సహా అన్ని తరహాల ఆతిధ్యసేవల్ని **నాణ్యత (ఐఎస్ఓ 9001 : 2008), పర్యావరణం (ఐఎస్ఓ 14001 : 2004), ఆరోగ్యం మరియు సురక్షిత (ఓహెచ్ఎఎస్ 18001 : 2007)**ల ఆధారంగా నిబద్ధతతో అందించడానికి కట్టుబడివున్నాం. మా స్థూల వ్యాపార విధానాలకు ఇవే కీలకాంశాలుగా గుర్తించాం.

**వీటిని పకడ్బందీగా అమలు చేసేందుకు కింది ప్రమాణాలకు అనుగుణంగా మేము పనిచేస్తున్నాం.**

- ఐ.ఎం.ఎస్ ప్రమాణాలకు కట్టుబడి ఉండటం, ఐ.ఎం.ఎస్ సామర్థ్యాన్ని నిరంతరం మెరుగుపరిచే దిశగా కృషి చేస్తూ అత్యున్నత నాణ్యత, అందుబాటు ధరల్లో స్థిరమైన సేవల్ని, సదుపాయాల్ని అందిస్తూ వినియోగదారుడి సంతృప్తికి హామీ ఇవ్వటం.
- కస్టమర్లు, సప్లయర్లు, ఉద్యోగులు, ఇతర భాగస్వాములతో సంబంధాలలో ఉన్నతమైన నైతిక నియమాలను అమలుచేయటం ద్వారా మా వ్యాపార లావాదేవీల్ని హేతుబద్ధంగా నిర్వహించటం.
- మెరుగైన పర్యావరణ, ఆరోగ్య, భద్రతా విధానాలను పెంపొందించుకోవటం ద్వారా నిలకడైన అభివృద్ధికి దోహదం చేయటం.
- కాలుష్య నివారణ పద్ధతులతో, పర్యావరణ అనుకూల మరియు సమర్థవంతమైన ప్రక్రియతో స్థిరమైన అభివృద్ధిని సాధించటం.
- అవరోధాలను తొలగించటం ద్వారా ఎటువంటి గాయాలకు ఆస్కారం లేని, ఆరోగ్యకరమైన పనివాతావరణాన్ని కల్పించటం.
- వర్తించే అన్ని న్యాయ, చట్టబద్ధ నిబంధనలన్నింటినీ నిబద్ధతతో పాటించటం.

సం/-

తేదీ: 01-09-2010

**జి.ఎస్. చక్రవర్తి రాజు**
(ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్)

**గమనిక :** ఈ విధివిధానపత్రం ప్రజాసౌలభ్యం రీత్యా కంపెనీ వెబ్‌సైట్‌లో వుంచడం జరిగింది. పార్టీల అవసరాలకు అనుగుణంగా దీనిని తెలియపరచడమైనది.

+91 40 6640 0000, info@lmiphl.com, www.lmiphl.com